www.prajasakti.com
ప్రజాశక్తి
మంగళవారం 3 అక్టోబర్ 2023
5
తూర్పుగోదావరి




'ఉపాధి'లో రఘుదేవపురం ప్రథమం

ప్రజాశక్తి - సీతానగరం

ఉపాధి హామీ పథకంలో చేపట్టిన పనుల్లో రఘుదేవపురం గ్రామం జిల్లాలోనే ప్రథమ స్థానంలో నిలిచిందని జిల్లా నీటి యాజమాన్య సంస్థ పథక సంచాలకులు పి.జగదాంబ అన్నారు. సోమవారం రఘుదేవపురం సచివాలయంలో ఉపాధిహామీ పథకంపై గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంలో జిల్లాలో 350 గ్రామాల్లో మొదటి వరుసలో రఘుదేవపురం ఉందన్నారు. ఈ ఏడాది ప్రారంభ గ్రామ సభ ఇక్కడ నుంచే మొదలు పెట్టినట్లు తెలిపారు. చెరువులు, కాలువ పూడిక పనులు, ఉద్యానవన పంటలు, జగనన్న కాలనీల్లో ఇంకుడు గుంతలు గుర్తించాలన్నారు. అవసరమైన పనులకు ప్రణాళికలు తయారు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎపిఒ నాగశేషవాణి, ఎపిడి శ్రీనివాస్, కార్యదర్శి బి అప్పారావు, టిఎ అంజనీ కుమార్, వైసిపి నాయకుడు వైసీపీ నాయకుడు గెద్దాడ త్రిమూర్తులు పాల్గొన్నారు.

ఉల్లి ధరలు పైపైకి...

▸ బహిరంగ మార్కెట్లో రూ.35పై మాటే ▸ రైతుబజార్‌లలోనూ రూ.29 ▸ కృత్రిమ కొరతతో కొనుగోలుదారులకు వాత



ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

ఉల్లిపాయల ధరలు రోజు రోజుకూ పెరుగు తున్నాయి. రిటైల్ మార్కెట్లో నాణ్యత ఆధారంగా కెజిరూ.30 నుంచి రూ.35 చొప్పున విక్రయాలు జరుగు తుండగా, రైతు బజార్లలో కెజి రూ.29 వరకూ చేరింది. కృత్రిమ కొరత సృష్టించి వ్యాపారులు సొమ్ము చేసుకుం టున్నారు. దేశంలో అత్యధి .కంగా పండుతున్న మహారాష్ట్ర, నాసిక్‌లలో ఉత్పత్తి ఘననీయంగా ఉన్నప్పటికి సరుకు దొరకడం లేదని, రావడం లేదని చెప్పి రోజుకో ధర నిర్ణయిస్తున్నారు. నగరంలో 10 రైతుబజార్లు ఉన్నాయి. వాటిలో 8 మాత్రమే పనిచేస్తున్నాయి. ఆయా బజార్లలో రోజుకు 5 టన్నుల ఉల్లి, బహిరంగ మార్కెట్లో మరో 50 టన్నుల వరకూ విక్రయాలు జరుగుతుంటాయని అంచనా. తాడేపల్లిగూడెం హోల్‌సేల్ మార్కెట్ నుంచి రోజుకు ఐదు లారీలతో ఉల్లి వస్తుంది. ఒక్కో లారీలో 35 టన్నుల సరుకు ఉంటుంది. హోల్‌సేల్ మార్కెట్‌లో కొన్న ధరకు కిలోకు అదనంగా రూ.3 నుంచి రూ.5 లాభం వేసుకుంటున్నారరు వ్యాపారులు. గత నెల 15న రైతుబజార్లలో కిలో ఉల్లి ధర రూ.22 ఉండగా, ప్రస్తుతం కిలో రూ.29కి చేరింది. బహిరంగ మార్కెట్లో నాణ్యతను బట్టి రూ.30 నుంచి రూ.35 చొప్పున విక్రయాలు జరుగుతున్నాయి.

నాసిక్, మహారాష్ట్ర ఉల్లిపాయలకు డిమాండ్

నాసిక్, మహారాష్ట్ర ఉల్లిపాయలకు దేశవ్యాప్తంగా డిమాండ్ ఉంది. రాష్ట్రంలో కర్నూలు జిల్లాలో ఉల్లిని ఎక్కువగా పండిస్తారు. అయినప్పటికీ నాణ్యమైన ఉల్లపాయల కోసం ఇతర రాష్ట్రాల నుంచే ఇక్కడి వ్యాపారులు దిగుమతి చేసుకుంటున్నారు. కర్నూలు మార్కెట్లో ఉల్లి 100 కిలోల బస్తా గరిష్ఠంగా రూ.2100 పడుతోందని రవాణా, కూలి ఖర్చులు కలుపుకుని ఇక్కడకు చేరేప్పటికి రూ.2600 ఖర్చు అవుతుందని వ్యాపారులు చెబు తున్నారు. నాశిరకం ఉల్లి రూ.1500కే లభిస్తున్నప్పటికి డిమాండ్ లేకపోవటంతో అత్యల్పంగా దిగుమతి చేసుకుంటున్నారు. ఇప్పుడున్నదంతా పాత పంట. కొత్త పంట జనవరి నుంచి మార్కెట్‌కు రానుందని చెబుతున్నారు. ప్రస్తుతం నెలకున్న డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకుని ఇక్కడి వ్యాపారులు సొమ్ము చేసుకుంటున్నారు.

రైతు బజార్లలో నాణ్యత కరువు

రైతుబజార్లు అన్నింటిలోను నాణ్యమైన ఉల్లి లభించడం లేదనే విమర్శలున్నాయి. ఒక్కో బజారులో నాలుగైదు రకాల ఉల్లిపాయలను విక్రయిస్తున్నారు. హోటళ్ల, మెస్‌లు, కేటరింగ్ వ్యాపారులకు ఒక రకమైన ఉల్లిని ఇచ్చి, చిల్లరగా కొనుగోలు చేసేవారికి రెండో రకం ఉల్లిని ఇస్తున్నారు. మరికొందరు రెండు క్వాలిటీలను కలిపి విక్రయిస్తున్నారు. దీంతో రైతుబజార్లలో ఉల్లిపాయల కొనుగోలుకు వెనకడుగు వేస్తున్నారు. జిల్లాలో మొత్తం 10 రైతుబజార్లు ఉన్నప్పటికీ శాటిలైట్ సిటీ, అనపర్తిలోని రైతు బజార్లు నిర్మాణాలు పూర్తయినా ఇప్పటికీ అందుబాటులోకి తీసుకు రాలేదు. ఈ రైతు బజార్లను అందుబాటులోకి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు.

రైతు బజార్లలో అందుబాటులో ఉల్లి

జిల్లాలోని 8 రైతు బజార్లలో ఉల్లి అందు బాటులో ఉంది. ప్రస్తుతం నెలకున్న డిమాండ్ నేపథ్యంలో కెజి రూ.29 చొప్పున విక్రయాలు జరుగుతున్నాయి. నాణ్యమైన సరుకులను విక్రయించాలని తెలియజేస్తున్నాం. ఎస్టేట్ అధికారులు విక్రయాల తీరును పర్యవేక్షిస్తున్నారు. కొనుగోలు దారులకు సమస్యలు ఎదురైతే రైతు బజారులోని అధికారికి ఫిర్యాదు చేయొచ్చు. శాటిలైస్ సిటీ, అనపర్తిలో రైతు బజార్లు ప్రారంభించేందుకు రైతులతో చర్చిస్తున్నాము.

ఎం.సునిల్ వినయ్,
మార్కెటింగ్ శాఖ అధికారి, తూర్పుగోదావరి జిల్లా.

ఎన్ఐఎ దాడులతో కలవరం

పలువురికి నోటీసులు



బొమ్మూరులో ఎన్ఐఎ అధికారులతో మాట్లాడుతున్న ముప్పాళ్ళ

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్, కొవ్వూరు రూరల్, దేవరపల్లి

జిల్లాలో ఎన్ఐఎ దాడు లతో జిల్లా ప్రజలు కలవరం చెందారు. రాజమహేంద్ర వరం రూరల్, రాజమ హేంద్రవరం, కొవ్వూరుల్లో సోమవారం తెల్లవారుజామున ఈ దాడులు జరిగాయి. రాజమహేంద్రవరం రూరల్ మండలం బొమ్మూరులో కుల నిర్మూలన సమితి జిల్లా అధ్యక్షులు కోనాల లాజ రస్, రాజమహేం ద్రవరంలో చైతన్య మహిళా సంఘం నాయకులు జి.రమ, కొవ్వూరులో పౌర హక్కుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, న్యాయవాది నంబూరి శ్రీమన్నా రాయణ ఇళ్లలో ఈ సోదాలు జరిగాయి. ఓ ప్రయివేటు కంపెనీలో ఉద్యోగిగా లాజరస్ ఉన్నారు. సోదాల సమయంలో ఆయన విధుల్లో ఉండటంతో ఎన్ఐఎ అధికారులు ఫోన్ చేసి ఇంటికి రప్పించారు. ఆయన సిమ్‌లను స్వాధీనం చేసుకున్నారు. 19న హైదరాబాద్‌లో ఎన్ఐఎ కార్యాలయానికి రావాలని నోటీసులు ఇచ్చారు. రాజమహేంద్రవరం నగరంలో చైతన్య మహిళా సంఘం నాయకులు జి.రమ అందుబాటులో లేకపోవడంతో సోదాలు జరిపి విప్లవ సాహిత్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. కొవ్వూరులో న్యాయవాది నంబూరి శ్రీమన్నారాయణ ఇంట్లో అణువణువునూ అధికారులు సోదా చేశారు. ఆయన మొబైల్‌ను సీజ్ చేశారు. ఉదయం 6 గంటల నుంచి 9 గంటల వరకు సోదాలు కొనసాగాయి. ముంచింగుపుట్టు కేసుకు సంబంధించి ఈ సోదాలు నిర్వహించినట్టు చెప్పారు. ఈ కేసులో నిందితుల తరుపున శ్రీమన్నారాయణ వాదిస్తున్నారు. సోదాలపై ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. అయిన ప్పటికీ ఎన్ఐఎ అధికారులు సోదాలు చేశారు. రైడింగ్ సమయంలో డివైసెస్ సీజ్ చేయకూడదని కోర్టు తీర్పులు చెబుతున్నాయని శ్రీమన్నారాయణ తెలిపినా ఎన్ఐఎ అధికారులు వినిపించుకోలేదు. ఎన్ఐఎ తీరుపై ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని తెలిపారు. ఆయనకు సిఆర్‌పిసి 160 ప్రకారం నోటీసులు అందించారు. ఈనెల 24న హైదరాబాదులోని ఎన్ఐఎ కార్యాలయంలో హాజరుకావాలని తెలిపారు. తెలుగు రాష్ట్రాల్లో పౌర హక్కుల నేతల ఇళ్ళపై ఎన్ఐఎ దాడులు అప్రజా స్వామికమని ప్రగతిశీల కార్మిక సమైక్య రాష్ట్ర అధ్యక్షుడు షేక్ మస్తాన్ అన్నారు. ప్రజాస్వామిక వాదుల ఇళ్లపై దాడులు చేసిన ఎన్ఐఎ అధికారులు నోటీసులు ఇచ్చి హైదరబాద్ రావాలిన చెప్పారని, ఈ ఆదేశాలు ప్రజల హక్కులను హరించడమేనని అన్నారు.

104 ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలి

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

104 ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలని 104 ఉద్యోగుల సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు బి. రాజులోవ డిమాండ్ చేశారు. సోమవారం రాజమహేంద్రవరం స్థానిక పేపర్ వద్దగల సిఐటియు కార్యాలయంలో 104 ఉద్యోగుల సంఘం జిల్లా విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో బి. రాజులోవ, జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్, జిల్లా కార్యదర్శి సింహాద్రి మాట్లాడుతూ 104 ఉద్యోగులకు ఉద్యోగభద్రత కల్పించాలని కోరారు. ఒకపక్క నిత్యవసర వస్తువుల ధరలు, ఇంటి అద్దెలు ఆకాశాన్ని అంటుతుంటే జీతాలలో పెంపుదల మాత్రం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. డిగ్రీలు, పిజి లు చేసి రూ.11 వేలు నుంచి రూ.13 వేలు లోపు జీతానికి పనిచేస్తున్నామని వాపోయారు. వేతనాలు పెంపుదలకి స్లాబ్ సిష్టం అమలుచేయాలని, కనీస వేతనం రూ.26 వేలు అమలుచేయాలని, ఇఎస్ఐ, పి ఎఫ్ సక్రమంగా అమలుచేయాలని డిమాండ్ చేశారు. జగన్ మోహనరెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎన్నో సార్లు తమ సమస్యలు పరిష్కరించాలని, వేతనాలు పెంచాలని, ప్రతినెలా వేతనాలు ఇవ్వాలని మంత్రులు, అధికారులు, 104 యాజమాన్యానికి అర్జీలు ఇచ్చామని ఒక్క సమస్యను కూడా పరిష్కరించలేదని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తమ సమస్యలు పరిష్కరించాలని, లేకుంటే పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని పలు మండలాల నుంచి 104 ఉద్యోగులు పాల్గొన్నారు.



కెవిపిఎస్ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న డొంకా రమేష్, చిత్రంలో జువ్వల రాంబాబు

కులవివక్షను రూపుమాపేందుకు ఉద్యమించాలి

ప్రజాశక్తి - నిడదవోలు

దేశంలో ఉన్న కుల వివక్షతను రూపుమాపేందుకు ఉద్యమించాలని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జువ్వల రాంబాబు పిలుపునిచ్చారు. కెవిపిఎస్ 25వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా స్థానిక డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చౌక్ వద్ద కెవిపిఎస్ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కెవిపిఎస్ అంటే కుల సంఘం కాదని, కుల నిర్మూలన సంఘమని అన్నారు. 'ఆత్మ గౌరవం. సమానత్వం. కులనిర్మూలన' ధ్యేయంగా కెవిపిఎస్ ఏర్పడిందని తెలిపారు. స్వాతంత్ర్యం వచ్చి 76 ఏళ్లు గడుస్తున్నా ఇండియా అభివృద్ధి కాకపోవడానికి కులమే కారణమని పేర్కొన్నారు. కుల నిర్మూలనకు పూలే, అంబేద్కర్, పెరియార్ రామస్వామి నాయకర్, పుచ్చలపల్లి సుందరయ్య వంటి ఎందరో మహనీయులు కుల వివక్ష, అంటరానితనం, కుల నిర్మూలన, సమానత్వం కోసం పోరాటాలు సాగించారని గుర్తు చేశారు. ఇప్పటికీ సమాజంలో కులం అన్ని రంగాల్లోనూఉందని, ముఖ్యంగా రాజకీయ వ్యవస్థలో కులవివక్షత పాతుకుపోయిందని ఆరోపించారు. మనువాదుల పాలనలో మతాన్ని రాజకీయాల్లోకి. చొప్పించి నేడు రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్లను ధ్వంసం చేసే కుట్రలు ప్రారంభం అయ్యాయని అన్నారు. కుల వ్యవస్థను నిర్మూలించేందుకు ప్రతీ ఒక్కరూ ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ నాయకులు డొంకా రమేష్, జి.డానియల్. గారపాటి ప్రసన్న కష్ణ. టి. సర్వేశ్వర రావు, జి.రాంబాబు, సుబ్బు, టి.నాగేశ్వర రావు, దుర్గా, నరేష్ పాల్గొన్నారు.



కో ఆప్షన్ సభ్యులు ఇస్మాయిల్ మృతి

ప్రజాశక్తి - పెరవలి

మండ పరిషత్ పాలకవర్గం కో ఆప్షన్ సభ్యులు షేక్ ఇస్మాయిల్ సోమవారం తెల్లవారుజామున మృతి చెందారు. ఆయన మరణవార్తను తెలుసుకున్న ఎంఎల్ఎ జి.శ్రీనివాస నాయుడు ఆయన స్వగృహానికి చేరుకుని ఆయన పార్థివదేహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఎంపిపి కె.సీతారాం ప్రసాద్, వైస్ ఎంపిపి వేంద్ర శ్రీనివాస్, ఎంపిడిఒ డి.దామోదరరావు, ఇతర పాలక వర్గ సభ్యులు, మండల వైసిపి అధ్య క్షులు వీరమల్లు సత్యనారాయణ తదతరులు నివాళులర్పించారు. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

ఎంఎల్ఎ పరామర్శ

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

మండలంలోని సూర్యా రావు పాలెం పిఎసిఎస్ మాజీ ఛైర్మన్ కోటిపల్లి గణపతి సోదరుడు కోటిపల్లి శివరామకష్ణ ఇటీవల మతి చెందారు. సోమవారం ఆయన దశదిన కర్మ సందర్భంగా ఎంఎల్ఎ జి.శ్రీని వాస్ నాయుడు వారి కుటుంబాన్ని పరామర్శిం చారు. ఈ కార్యక్రమంలో చీర్ల రాధయ్య, పిచ్చుకల రాఘవరావు, పాల్గొన్నారు

నా దీక్ష ప్రజల కోసమే...

సత్యాగ్రహ దీక్ష ముగింపు సభలో భువనేశ్వరి

ప్రజాశక్తి - యంత్రాంగం

తన దీక్ష చంద్రబాబు నాయుడుకోసమో, తన కుటుంబం కోసమో కాదని రాష్ట్ర ప్రజల కోసమని నారా భువనేశ్వరి అన్నారు. చంద్రబాబు నాయుడు అరెస్ట్‌పై 'సత్యమేవ జయతే' పేరుతో తలపెట్టిన నిరహార దీక్షలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని మద్దతు తెలిపారు. రాజమహేంద్రవరం జైలులో చంద్రబాబు దీక్షలో పాల్గొన్నట్లు తెలిసింది. చంద్రబాబు ఆరోగ్య పరిస్థితుల రీత్యా వైద్య బృందాన్ని జైలు అధికారులు అందుబాటులో ఉంచినట్లు సమాచారం. దీక్షా శిబిరానికి వెళ్ళే ముందు చంద్ర బాబు సతీమణి నారా భువనేశ్వరి మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం దీక్షాలో కూర్చున్నారు. ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 5.10 గంటలకు వరకు దీక్ష చేపట్టారు. చిన్న పిల్లల చేతుల మీదుగా నిమ్మరసం అందజేసి 5.10 గంటలకు దీక్ష విరమింపచేశారు. టిడిపి మహిళా నేతలు, సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు అక్కినేని వనజ, జనసేన మహిళా నేతలు భువనేవ్వరికి తమ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా భువనేశ్వరి మాట్లాడుతూ ప్రజలకు జరుగుతున్న అన్యాయం కోసం నేను దీక్ష చేశాను. ఇప్పుడు చెపుతున్నాను. చంద్రబాబు ప్రజల మనిషి.....ఆయన నా ఆయుష్మ కూడా పోసుకుని జీవించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంఎల్ఏ జ్యోతుల నెహ్రూ, మాజీ స్పీకర్ కావలి ప్రతిభా భారతి, మహిళా కమిషన్ మాజీ ఛైర్‌పర్సన్ నన్న పనేని రాజకుమారి, సిపిఐ జాతీయ నాయకురాలు అక్కినేని వనజ, తెలుగు మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు వంగలపూడి అనిత తదితరులు సంఘీభావం తెలిపారు. **పెరవలి** మండలంలోని తీపర్రు గ్రామంలో టిడిపి, జనసేన పార్టీ శ్రేణులు సత్యాగ్రహ దీక్షను చేపట్టారు. ఈ కార్యక్రమంలో కె.సూర్యనా రాయణ, ఎన్.నారాయణ రావు, కె. సత్యనా రాయణ, ఎన్.సోమరాజు, కె. జనార్ధనరావు, డి.సత్యనారాయణ, కె.వెంకట రత్తయ్య, తదితరులు పాల్గొన్నారు. **సీతానగరం.** మండ లంలోని పురుషో త్తపట్నంలో గాంధీ జయంతి సందర్భంగా చంద్రబాబు అరెస్టును ఖం డిస్తూ టిడిపి యూనిట్ ఇన్‌ఛార్జ్ మండ రాంబాబు ఆధ్వర్యంలో టిడిపి శ్రేణులు కళ్లకు గంతలు కట్టుకుని నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి క్లస్టర్ ఇన్‌ఛార్జ్ గద్దే సురేష్, జనసేన మండల కన్వీనర్ విజయ్ శంకర్ సత్యాగ్రహ దీక్షకు మద్దతు తెలిపారు. **గోపాలపురం** మండలంలోని చిట్యాల గ్రామంలో చంద్రబాబు సత్యాగ్రహ దీక్షకు మద్దతుగా సత్యాగ్రహ దీక్షను నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జ్ మద్దిపాటి వెంకట్రాజు పాల్గొన్నారు. ప్రభుత్వ నిర్బంధకాండను తీవ్రంగా ఖండించారు. ఈ కార్యక్రమంలో గద్దె హరిబాబు, నూతంగి దొరబాబు, మహిళలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. **గోకవరం** చంద్రబాబు సత్యాగ్రహ దీక్షకు సంఘీభావంగా టిడిపి శ్రేణులు కాగడాల ప్రదర్శన చేశారు. టిడిపి రైతు విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు అడపా భరత్‌బాబు సారధ్యంలో మండలంలోని కామరాజుపేటలో కాగడాలు చేతబూని ప్రదర్శన చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అడపా వెంకట్రావు, ఎంపిటిసి అడపా సుహాసిని పాల్గొన్నారు.



దీక్షకు హాజరైన మహిళలు, ఇన్‌సెట్‌లో దీక్షలో కూర్చొన్న నారా భువనేశ్వరి



గోకవరం మండలం కామరాజుపేటలో కాగడాల ప్రదర్శన

చిలుకూరికి గాంధీజీ సద్భావన పురస్కారం

కడియం : కడియం గ్రామానికి చెందిన కవి, పర్యావరణమిత్ర, సేవాశీలి చిలుకూరి శ్రీనివాసరావుకు గాంధీజీ సద్భావన అవార్డును అందుకున్నారు. విజయవాడలో సోమవారం జరిగిన కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం అధ్యక్షులు పి.విజయబాబు, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మీడియా అకాడమీ అధ్యక్షులు కొమ్మినేని శ్రీనివాస్ చేతుల మీదుగా శ్రీనివాస్ ఈ పురస్కారాన్ని అందుకున్నారు. ఫిలాంత్రోఫిక్ సొసైటీ అధ్యక్షులు అద్దంకి రాజయోన, శ్రీశ్రీ కళావేదిక అధ్యక్షులు కత్తిమండ ప్రతాప్, డ్రీమ్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు మేదర సురేష్ పాల్గొన్నారు.

రవళి స్పిన్నర్స్‌లో ఏర్పాట్ల పరిశీలన

పెరవలి : ఈ నెల 4న ఖండవల్లి గ్రామ పరిధిలో రవళి స్పిన్నర్స్ విస్తరణ పనులను సిఎం జగన్ ప్రారంభించనున్న నేపథ్యంలో ఏర్పాట్లను అసిస్టెంట్ కలెక్టర్(శిక్షణ) సి.యశ్వంత్‌కుమార్‌రెడ్డి సోమవారం పరిశీలించారు. సంస్థ డైరెక్టర్లు వంక రవీంధర్, సింహాద్రి రవళి, తదితరులు ఏర్పాట్లను వివరించారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ కలెక్టర్ మాట్లాడుతూ విస్తరణతో మరింత మందికి ఉపాధి దొరుకుతుం దన్నారు. ఈ పర్యటనలో ఆర్‌డిఒ మల్లిబాబు, తహశీల్దార్ టి. రాజేశ్వరి పాల్గొన్నారు.

వాలీబాల్ పోటీలకు చరణ్‌సాయి ఎంపిక

గోకవరం : రంప ఎర్రంపాలెం జడ్‌పి ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న గంటా చరణ్ సాయి అండర్ 14 విభాగంలో రాష్ట్ర స్థాయి బాలీబాల్ పోటీలకు ఎంపికయ్యాడు. ఇటీవల అనపర్తిలో జరిగిన ఎస్‌జిఎఫ్ జిల్లాస్థాయి పోటీల్లో ఉత్తమ ప్రతిభను కనబర్చిన చరణ్ సాయి రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం పట్ల హెచ్‌ఎం జి పి రాణి, పిఎంసి ఛైర్మన్ ఎస్ఎస్ గుప్తా, కమిటీ సభ్యులు అభినందనలు తెలిపారు.


ఘనంగా విద్యుత్ భద్రత దినోత్సవం

ఉండ్రాజవరం : విద్యుత్ భద్రత వారోత్సవాల సందర్భంగా సోమవారం నిడదవోలు సబ్ డివిజన్, మోర్త సెక్షన్ వద్ద విద్యుత్ భద్రత దినోత్సవం నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో డిఇఇ యు బి శ్రీధర్ పాల్గొని భవన నిర్మాణ కార్మికులు, రైతులు, విద్యుత్ వినియోగదారులకు సూచనలు, సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఎఇ దొరబాబు సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

బిఎస్‌పి బహిరంగ సభ జయప్రదానికి పిలుపు

పెరవలి : ఈ నెల 18న ఉండ్రాజవరంలో నిర్వహిస్తున్న బిఎస్‌పి బహిరంగ సభను జయప్రదం చేయాలని బిఎస్‌పి రాష్ట్ర కో-ఆర్డినేటర్ గుమ్మాపు చిత్రసేన్ పిలుపునిచ్చారు. స్థానిక బిఎస్‌పి కార్యాలయంలో సోమవారం బయ్యే మునేంద్ర అధ్యక్షత జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామస్థాయిలో బిఎస్‌పిని బలోపేతం చేసేందుకు కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా మల్లపు.నాగరాజును నియమిస్తున్నట్టు ప్రకటించారు.

కార్టూ'నిజం'



అంటే.. ఇసుక.. మైనింగ్, కొండలు, స్థలాలు.. ఇవే కద్సార్..?!!

ఘనంగా గాంధీ జయంతి



నిడదవోలులో గాంధీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎంఎల్ఎ శ్రీనివాస నాయుడు

ప్రజాశక్తి - యాంత్రాంగం

దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని జిల్లాలో వాడవాడలా నిర్వహించారు. అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు ఆయన జయంతి వేడుకల్లో పాల్గొని ఘనంగా నివాళులర్పించారు. గాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి ఆయన పోరాట స్ఫూర్తిని కొనియాడారు. **చాగల్లు** మల్లవరం ఆనంద్ నికేతన్(గాంధీ ఆశ్రమం) చర్ల సుశీల వృద్ధాశ్రమం వద్ద గాంధీ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు బి బలరాం మాట్లాడుతూ గాంధీ వచ్చిన ఈ నేల ఎందరో స్వతంత్ర సమరయోధులకు నిలయమని, పుచ్చలపల్లి సుందరయ్య లాంటి ఎందరో మహానుభావులు ఇక్కడ నుంచే ఏ కార్యక్రమా న్నినైనా ప్రారంభిం చేవారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇ. ప్రసాద్‌రాజు, జె.రామరాజు, ఎల్.సూర్య ప్రకాశరావు, కె. కాశీ విశ్వేశ్వరరావు, చర్ల మృదుల, కె.జగన్, సిపిఎం నాయకులు కెకె. దుర్గారావు, జి.వెంకట సుబ్బారావు, కంకటాల బుద్ధుడు, హెచ్‌ఎం శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు. మండలంలోని పలు గ్రామా ల్లోనూ, మండల కేంద్రమైన చాగల్లులోని పలు ప్రాంతాల్లో ఆర్యవైశ్య సంఘం నాయకులు మహాత్మా గాంధీ, స్వాతంత్ర సమరయోధులు లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసిన నివాళులు అర్పించారు. **గోకవరం** మండలం లోని వివిధ గ్రామాల్లో గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు గ్రామాలలో ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయలు, ఆర్యవైశ్య సేవా సంఘాలులో ఉన్న మహాత్మా గాంధీ విగ్రహాలు, చిత్రపటాలకు పూల మాలవేసి నివాళులర్పించారు. **కడియం** మండలంలోని కడియపులంక సత్రం సెంటర్‌లో గాంధీ, సుభాష్ చంద్రబోస్ , నెహ్రూ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ప్రముఖ నర్సరీ అధినేత పల్ల సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు వృద్ధులకు దుస్తులు పంపిణి చేశారు. **తాళ్లపూడి** మండలంలోని పలు గ్రామాల్లో ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సేవా సంస్థలు గాంధీజీ విగ్రహాలకు చిత్రపటాలకు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. నందన ఫౌండేషన్ ఆధ్వర్యంలో దేవరపల్లి రవి, ఆలీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు చంద్రశేఖర్, వైకాపా నాయకులు వి.పోసిబాబు తదితరులు నివాళులర్పించారు. వేగేశ్వరపురం గ్రామ సచివాలయం వద్ద సర్పంచి కొమ్మిరెడ్డి పరశురామారావు గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. **ఉండ్రాజవరం** మండలంలోని పలు ప్రభుత్వ కార్యాలయాలు పాఠశాలల్లో గాంధీజీ, లాల్ బహదూర్ శాస్త్రి విగ్రహాలకు పూల మాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపిపి పాలాటి యల్లారీశ్వరి, వైస్ ఎంపిపి సరోజ, ఎంపిడిఒ జివిఎస్‌కె రాజు, ఆయా గ్రామ సర్పంచ్‌లు ఈడుపుగంటి సత్యనారాయణ, గురజర్ల వీర వెంకట సత్యనారాయణ, సాగి పద్మావతి, కార్యదర్శులు హెచ్‌ఎంలు ఎం విశ్వప్రసాద్, రాంబాబు, తదితరులు పాల్గొన్నారు. **దేవరపల్లి** మానవత స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో దేవరపల్లి గాంధీ పార్క్ వద్ద గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జై కిసాన్ యువజన సేవా సంఘం వృద్ధాశ్రమంలో పళ్ళు అందించి వృద్ధాశ్రమం నిర్వహణకు సంస్థ ప్రతినిధి కేసురాజు సీతారామయ్య రూ.3 వేల విరాళాన్ని అందించారు. కృష్ణంపాలెంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ మెమోరియల్ టెస్ట్ వృద్ధాశ్రమంలో వద్ధులకు పళ్ళ పంపిణీ చేసి, దోమతెరలు అందిస్తామని హామీ ఇచ్చారు. **రాజమహేంద్రవరం** స్థానిక జాంపేట గాంధీ విగ్రహం వద్ద సిపిఐ ఆధ్వర్యంలో నాయకులు గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు అక్కినేని వనజ, పి దుర్గా భవాని, తాటిపాక మధు, కుండ్రపు రాంబాబు, రాణి, తదితరులు పాల్గొన్నారు. **నిడదవోలు** స్థానిక గాంధీ బొమ్మ సెంటర్‌లోని గాంధీ విగ్రహానికి ఎంఎల్ఎ జి.శ్రీనివాస నాయుడు పూలమాల వేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ భూపతి ఆదినారాయణ, వైసిపి నాయకులు పాల్గొన్నారు. **దేవరపల్లి** యర్నగూడెం సెయింట్ జోసెఫ్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ కరస్పాండెంట్ రెవరెండ్ సాజీ థామస్ ఆధ్వర్యంలో వివిధరకాల ఫల పూల మొక్కలను నాటారు. గాంధీ జయంతి సందర్భంగా సామాజిక బాధ్యతగా స్కూల్ సిబ్బంది, విద్యార్థులు మొక్కలను నాటారు. **పెరవలి** మండల పరిషత్ కార్యాలయంలో గాంధీ, శాస్త్రి చిత్రప టాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ డి. దామోదరరావు, ఎంపిపి కె. సీతా రామ ప్రసాద్ మండల పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు. అలాగే కాకరపర్రు, అజ్జరం గ్రామపంచాయితీల్లో గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించి పారిశుధ్య కార్మికులను సత్కరించారు. **సీతానగరం** పురుషోత్తపట్నం సచివాలయంలో గాంధీ జయంతి సందర్భంగా పంచాయతీ కార్యదర్శి మునిదీప్తి చేతుల మీదుగా పారిశుధ్య కార్మికులను సత్కరించారు. అలాగే సీతానగరం కస్తూర్బా గాంధీ ఆశ్రమంలో ఆశ్రమం ప్రతినిధి జి. సుశీల ఆధ్వర్యంలో బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు.

నేరాలు ఘోరాలు

పేకాడుతున్న ముగ్గురు అరెస్టు

ప్రజాశక్తి - సీతానగరం

మండలంలోని బొబ్బిల్లంక గ్రామ శివారులో పేకాట శిబిరంపై ఎస్ఐ చిరంజీవి దాడులు నిర్వహించారు. ఎస్ఐ చిరంజీవికి అందిన సమాచారం మేరకు పేకాట శిబిరంలో ముగ్గురు వ్యక్తులను పోలీసులు అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి రూ.రెండు వేల నగదు స్వాధీనం చేసుకున్నామని, మంగళవారం వారిని కోర్టులో హాజరు పరుస్తామని ఎస్ఐ తెలిపారు.

అనుమానాస్పద స్థితిలో యువకుడు మృతి

ప్రజాశక్తి -సామర్లకోట రూరల్

ఉండూరులో అనుమానాస్పద స్థితిలో ఒక యువకుడు మృతి చెందాడు. మృతదేహం లభించిన తీరుని బట్టి హత్యగా భావిస్తున్నారు. మతుని కుటుంబం, స్థానిక పోలీసుల కథనం ప్రకారం.. ఉండూరు గ్రామానికి చెందిన కొత్తెం సుబ్రహ్మణ్యం (35) సోమవారం ఉదయమే ఇంటినుండి బయటకు వెళ్లాడు. అనంతరం అతడు కొద్ది సమయానికి గ్రామ పరిధిలోని ధర్మతేజా లే అవుట్ సమీపంలో శవమై కనిపించాడు. సుబ్రహ్మణ్యం నుదిటిపైన, ముఖం పైనా కనిపించిన గాయాలను బట్టి అతనిని ఎవరో హత్య చేసి ఉంటారని మృతుని తల్లి సావిత్రి పోలీసులకు ఫిర్యాదు చేశారు. సామర్లకోట సిఐ కె.దుర్గా ప్రసాద్ కేసు దర్యాప్తు చేస్తున్నారు. ప్రత్యేక డాగ్ స్క్వాడ్‌ను రప్పించి దర్యాపును ప్రారంభించారు. సుబ్రహ్మణ్యంకు వివాహం కాలేదు.

127 మద్యం సీసాల స్వాధీనం

ప్రజాశక్తి-ఏలేశ్వరం

ప్రత్తిపాడు మండలంలో వివిధ గ్రామాలలో అక్రమంగా నిర్వహిస్తున్న బెల్ట్ షాపులపై ఎస్ఇబి అధికారులు సోమవారం దాడులు నిర్వహించారు. గాంధీ జయంతి కావడంతో ప్రభుత్వ మద్యం దుకాణాలు పూర్తిగా మూసివేశారు. ఇదే అదునుగా భావించిన బెల్ట్ షాప్ నిర్వాహకులు పెద్ద ఎత్తున మద్యం నిల్వ ఉంచారు. ఈ సందర్భంగా ఎస్ఇబి సిఐ అశోక్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. దాడుల్లో మొత్తం 127 వివిధ రకాల మద్యం, బీరు సీసాలు స్వాధీనం చేసుకున్నమన్నారు. ప్రత్తిపాడు, కిర్లంపూడి మండలాలలో 120 మద్యం సీసాలతో మద్ద నూకరాజును, మరో 7 సీసాలతో బొంద సత్తిబాబును అదుపులోకి తీసుకున్నట్టు ఆయనతెలిపారు.

అక్రమ మద్యం కేసులో ఇద్దరికి రిమాండ్

ప్రజాశక్తి - జగ్గంపేట రూరల్

మండలంలోని మల్లిశాలలో అక్రమంగా మద్యం అమ్ముతున్నరనే సమాచారంతో జగ్గంపేట ఎస్ఐ నాగార్జున రాజు తన సిబ్బందితో గ్రామంలో దాడులు నిర్వహించారు. మల్లిశాల గ్రామానికి చెందిన నక్కరాజు చంద్రబాబు, పాలిపురెడ్డి గంగాధరరావు వద్ద 150 మద్యం బ్యాటిల్స్ స్వాధీనం చేసుకున్నారు. వారిని సోమవారం పెద్దాపురం మెజిస్ట్రేట్ కోర్టులో హాజరు పరచగా వారికి కోర్టు రిమాండ్ విధించినట్ల ఎస్ఐ తెలిపారు.

యానాం వార్తలు



మహనీయులకు ఘన నివాళి

ప్రజాశక్తి - యానాం

మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా స్థానిక గాంధీ పార్కు బొటానికల్ గార్డెన్ లో ఆయన విగ్రహానికి ఇన్‌ఛార్జి పరిపాలనాధికారి ఎస్.గణేషన్, ప్రజాపనులశాఖ ఇఇ సి.ఐ.షణ్ముగం, ఎస్.ఐ.నూకరాజు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. లాల్ బహదూర్ శాస్త్రి, పుదుచ్చేరి మాజీ శాసనసభాపతి కామిశెట్టి ప్రసాదరావు నాయుడు జయంతి సందర్భంగా వారి విగ్రహాలకు, తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి కామరాజ్ నాడర్ వర్ధంతి సందర్భంగా ఫెర్రీ రోడ్డులోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కామిశెట్టి జయంతి సందర్భంగా ది యానాం తెలగా (కాపు) అభ్యుదయ సంఘం ప్రతినిధులు, సభ్యులు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.



రామన్నకోడులో భారీ అన్నదానం

ప్రజాశక్తి - యానాం

యానాం పరిధిలోని మెట్టకూరు, రామన్నకోడులో గణపతి నవరాత్రి ఉత్సవాల ముగింపు నేపథ్యంలో వరసిద్ధి వినాయక ఆలయం వద్ద భారీ అన్నదానం నిర్వహించారు. ఆలయ కమిటీ, గ్రామ పెద్దలు, యువకుల ఆధ్వర్యంలో జరిగిన అన్న సమారాధన కార్యక్రమంలో పరిసర ప్రాంత నాయకులు, ప్రజలు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు, రామన్నకోడు యువత నియోజకవర్గ నాయకులకు ఆలయంలో కండువాలు వేయించి శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారికి ప్రత్యేక పూజలు చేయించారు. ముందుగా నాయకులకు ఘన స్వాగతం పలికారు. మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గొల్లపల్లి వీర్రాజు, పెండెం సూర్య ప్రకాష్, చింతా శివ, కాటంశెట్టి రామ్మూర్తి, నల్లా వెంకన్న, గాజుల బాబీ, నక్కల సుబ్బన్న తదితరులు పాల్గొన్నారు.

రత్నగిరిపై పురోహితులకు జరిమానా

ప్రజాశక్తి-అన్నవరం

అన్నవరం సత్యనారాయణ స్వామి దేవస్థానంలో పనిచేస్తున్న వ్రత పురోహితుల్లో విధులకు ఆలస్యంగా వస్తున్న సుమారు 150 మంది అన్ని తరగతుల పురోహితులకు ఒక్కొక్కరికి రూ.500 చొప్పున దేవస్థానం ఎస్ ఆజాద్ మేరకు జరిమానా వేసినట్లు సంబంధిత అధికారులు వెల్లడించారు అంతేకాక ఇటువంటి చర్యలు పునరావతం అయితే నెలకు 5 ఆలస్యాలు ఉంటే సంబంధిత బాధ్యుని సస్పెండ్ చేయాలని ఆ ఉత్తర్వుల్లో ఆదేశించడంతో పురోహిత వర్గాల్లో కలకలం ఏర్పడింది.



ప్రతిభ కనబరిచిన విద్యార్థులతో ఉపాధ్యాయులు, నిర్వాహకులు

రోబోటిక్స్‌లో తాళ్లరేవు విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - తాళ్లరేవు

టెక్ సొల్యూషన్స్, ఆంధ్ర టెక్ 2023 రాష్ట్రస్థాయిలో నిర్వహించిన పోటీల్లో త్రీడీ నిర్మాణ విభాగంలో చిట్టి ప్రో రోబోటిక్స్ విభాగంలో తాళ్లరేవు విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. నామన వెంకయ్యమ్మ హైస్కూల్ విద్యార్థులు అశ్విని ప్రసాద్, బండారు వీరబాబు తయారుచేసిన చిట్టి రాష్ట్ర స్థాయిలో తీతీయ బహుమతి సాధించిందని హైస్కూల్ హెచ్ఎం జె.ఆశాలత తెలిపారు. త్రీడీ నిర్మాణ విభాగంలో విద్యార్థులు కె.సత్యచరణ్, జె.సాయి వీర వెంకటలక్ష్మి, బి.కీర్తి త్రీడీ నిర్మాణ విభాగంలో రాష్ట్రస్థాయి ద్వితీయ బహుమతి సాధించారన్నారు. విశాఖపట్నం ఆంధ్రా యూనివర్సిటీ జరిగిన ఈ పోటీల్లో విద్యార్థులకు గైడ్ టీచర్‌గా వ్యవహరించిన పుల్లటి కిషోర్‌ను హెచ్ఎం అభినందించారు.



గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందిస్తున్న ఉద్యోగులు

సమస్యలపై గాంధీ విగ్రహానికి వినతి

ప్రజాశక్తి -కరప

ఆంధ్రప్రదేశ్ సమగ్ర శిక్ష కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఎంప్లాయీస్ గాంధీజీ విగ్రహానికి తమ సమస్యలు పరిష్కారం కోరుతూ వినతిపత్రం అందజేశారు. సోమవారం గాంధీ జయంతి పురస్కరించుకుని ఫడరేషన్ పిలుపు మేరకు కరపలో మండల కార్యాలయ ఆవరణలో ఉన్న గాంధీజీ విగ్రహానికి సమగ్రశిక్ష ఎంప్లాయిస్ సమస్యల మీద వినతిపత్రం ఇచ్చినట్టు సిఆర్‌పిలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న 3 నెలల వేతనాలను వెంటనే చెల్లించాలని, ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం సమగ్రశిక్ష లో పనిచేస్తున్న సిఆర్‌పిఎస్, కంప్యూటర్ ఆపరేటర్, అకౌంటెంట్, ఎంఐఎస్ కో ఆర్డినటర్స్, మెసెంజర్స్‌ను పర్మినెంట్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలక రాజు, బి.శారాకుమారి, పి.సత్యనారాయణ, పి.సునీత, వై.నాగలక్ష్మి, ఎం.అనంతలక్ష్మి, బి.సుజాత, బి.రాంబాబు పాల్గొన్నారు.

వాటర్ ట్యాంక్ పనుల పరిశీలన

ప్రజాశక్తి - పెద్దాపురం

మండలం వడ్లమూరులో జగనన్న లే అవుట్‌లో రూ.38.88 లక్షల జల జీవన్ మిషన్ నిధులతో నిర్మిస్తున్న వాటర్ ట్యాంక్ పనులను వైసిపి స్టేట్ ఎగ్జిక్యూటివ్ సభ్యుడు కంటే వీర రాఘవరావు ఆధ్వర్యంలో సచివాలయ సిబ్బంది, పంచాయితీ సిబ్బంది పరిశీలించారు. ఈ సందర్భంగా వీర రాఘవరావు మాట్లాడుతూ జగనన్న కాలనీలో ప్రజలకు సమద్ధిగా నీటిని అందించేందుకు ఈ ట్యాంకును నిర్మిస్తున్నామన్నారు. ఈ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టర్ వినోద్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ మురళిపాల్గొన్నారు.



వాటర్ ట్యాంక్ పనులు పరిశీలిస్తున్న రాఘవరావు

7న డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా

ప్రజాశక్తి-ఏలేశ్వరం

ఈ నెల 7వ తేదీన ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో వికాస్ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా ప్రిన్సిపల్ డాక్టర్ డి.సునీత తెలిపారు. ఈ మేళాకు టాటా, ఐసిఐసిఐ, ఎన్నో ఇండస్ డిగ్సన్ రిలయన్స్, అపోలో, సోలార, వంటి ప్రముఖ కంపెనీలు ప్రతినిధులు హాజరవుతారన్నారు. ఈ అవకాశాన్ని ఎస్ఎస్‌సి, ఇంటర్, డిగ్రీ, డిప్లమో బిటెక్ చదివిన 18-40 వయస్సు కలిగిన నిరుద్యోగులు వినియోగించుకోవాలని ఆమె కోరారు. ఈ మేళ ద్వారా 835 మందికి ఉద్యోగాలు ఇవ్వనున్నట్లు ఆమె తెలిపారు.

మానవజాతి అభివృద్ధిలో ఆర్కిటెక్చర్ కీలక పాత్ర

ప్రజాశక్తి-కాకినాడ రూరల్

ఒక దేశం యొక్క భవిష్యత్తును రూపొందించడంలో ఆర్కిటెక్చర్లు గొప్ప పాత్ర పోషిస్తారని ప్రముఖ ఆర్కిటెక్చర్ ఎంవి.శాస్త్రి పేర్కొన్నారు. సర్పవరం జంక్షన్‌లో బోట్ క్లబ్ వాకర్స్ సంఘం ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన ప్రపంచ ఆర్కిటెక్చర్ దినోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడారు 1985 నుండి అక్టోబర్ మొదటి సోమవారం ప్రపంచ ఆర్కిటెక్చర్ దినోత్సవంగా జరుపుకుంటున్నామని అన్నారు. ఆర్కిటెక్చర్ అనేది భవనాలు, ప్రాజెక్టుల నిర్మాణాలే కాక మానవ జీవితంలోని ప్రతి అంశంతో ముడిపడి ంటుందని అన్నారు. అందమైన భవనాలు రూపొందించడంలో ఆర్కిటెక్చర్ ప్రముఖ పాత్ర పోషిస్తుందని శాస్త్రి తెలిపారు. అనంతరం అడబాల రత్న ప్రసాద్ ఆధ్వర్యంలో ఎంవి.శాస్త్రిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది కొమ్మూరి శ్రీనివాసరావు, రాఘవరావు, ఎం..ప్రసూన, సత్యనారాయణ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

మల్లిబాబుకు ఎంపీ గీత పరామర్శ

ప్రజాశక్తి- యు.కొత్తపల్లి

వాకతిప్పలో ఐదు రోజుల క్రిందట గ్యాస్ సిలిండర్ పేలి వైస్ సర్పంచ్ మామిడి మల్లిబాబు కుమారుడు చినబాబు, మనవరాలు శ్రావణి మరణించిన నేపథ్యంలో సోమవారం కాకినాడ ఎంపీ వంగా గీత విశ్వనాథ్ ఆ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ప్రభుత్వపరంగా రావలసిన సహకారాన్ని అధికారులతో మాట్లాడి అందిస్తామని హామీ ఇచ్చారు ఆమె వెంట వైసిపి నాయకులు రావు చిన్నారావు, వైస్ ఎంపిపి మాదిరెడ్డి దొరబాబు, మండల అధ్యక్షుడు ఆనాల సుదర్శన్, సర్పంచ్ పాలని దొరబాబు, కర్రి చిన్నారావ్, సానా నాగు, బోర రమణారెడ్డి తదితరులు ఉన్నారు.



మృతులకు నివాళులర్పిస్తున్న ఎంపీ గీత విశ్వనాథ్

ఆదిత్య విద్యార్థికి ప్లేస్‌మెంట్

గండేపల్లి :సూరంపాలెం ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో బి.టెక్ ఫైనల్ ఇయర్ ఐటి విద్యార్థి పడాల కృష్ణారెడ్డి తొలి అంతర్జాతీయ ప్లేస్‌మెంట్ బిఇఎల్‌సి జపాన్‌లో రూ.28.95 లక్షల వార్షిక ప్యాకేజీతో ఉద్యోగం పొందినట్లు ఆదిత్య విద్యా సంస్థల వైస్ చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి సతీష్ రెడ్డి తెలిపారు. అత్యుత్తమ ప్యాకేజీతో ఉద్యోగం సాధించిన కృష్ణారెడ్డిని చైర్మన్ డాక్టర్ ఎన్.శేషారెడ్డి, ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.శ్రీనివాస రెడ్డి, డీన్ అకడమిక్స్ డాక్టర్ ఎస్.రమాశ్రీ, విభాగాధిపతి డాక్టర్ ఎంవి.రాజేష్, టెక్నికల్ హబ్ సిఇఒ బాబ్జీ నీలం అభినందించారు.

ఎస్ఐగా సతీష్ బాబు

సామర్లకోట రూరల్ : సామర్లకోట నూతన ఎస్ఐగా సతీష్ బాబు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. సాధారణ బదిలీల్లో భాగంగా సతీష్ బాబు సర్పవరం పోలీస్ స్టేషన్ నుంచి సామర్లకోట పోలీస్ స్టేషన్‌కు వచ్చారు. ఇక్కడ పని చేసిన సునీత విఆర్‌కు వెళ్లారు.

మహారాజశ్రీ కాకినాడ 6వ అదనపు జిల్లా మరియు సెషన్స్ జడ్జి వారి కోర్టులో
G.O.P.No. 61/2023

బిట్వీన్:
పెంకే రోజా శ్రీదేవి
(In the matter of minor Penkey Manikanta Sri Jayadeep, Children of (Late) Penkey Govind Kumar and Penkey Roja Sridevi of Ramanayyapeta, Kakinada, Kakinada Dist)
...Petitioner
VS
నిల్ ***...Respondent***

పై నెంబరులో తెలిపిన పిటీషనరు కుమార్డు అయిన పెంకే మణికంఠ శ్రీ జయదీప్ మైనరు అయినందున పిటీషనరుకి ఈ క్రింది తెలిపిన షెడ్యూలు దాఖలా ఆస్థిని ఆమె కుమార్డు చదువులు, తదితర ఖర్చులు నిమిత్తం అమ్ముటకు పర్మిషను ఇప్పించ వలసినదిగా పై పిటీషనరు ఈ ఒరిజినల్ పిటీషనను పై కోర్టులో దాఖలు చేయడమైనది. సదరు విషయముపైన ఎవరికైనా ఎటువంటి అభ్యంతరములు ఉన్న ఎడల **ది. 30-10-2023 సం॥రం తేదీన ఉదయం గం॥ 10:30 ని॥లకు పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి వారి యొక్క ఆక్షేపణలు తెలియ పరచుకొనవలెను.** లేని ఎడల పరోక్షమున తీర్మానించబడునని ఈ ప్రకటన ద్వారా శ్రీ కోర్టు వారి ఆర్డరుతో తెలియజేయడమైనది.

Schedule: Kakinada District, Kakinada Rural Mandal, Sarpavaram Sub-Registry, Ramanayyapeta, Kakinada RCC Building Sy.No. 27, LP No. 173/82, Plot No. 99, 224 Sq. Yards Situated with the following Boundaries:
East: 63'.0" Chalika Swathi's Plot No. 98 and House. ***South:*** 40'.0" Road. ***West:*** 63'.0" K.V.S.S.R.S. Sarma's Plot No.100, Vacant Site D.No. 1-289 House. ***North:*** 40'.0" Madada John Moses's Plot No. 84, D.No. 1-293/3 House.
Total Extent 224 Sq. Yards to Kunchey Kumar Raja.

S.DURGARAO
Advocate, Peddapuram.
Cell: 99490 91423

విద్యుత్ శాఖ - పుదుచ్చేరి ప్రభుత్వం
నెం.137, నేతాజీ సుభాష్ చంద్రబోస్ సలాయ్, పుదుచ్చేరి
2023-24 మొదటి త్రైమాసికంలో జరిపిన ఇంధన శక్తి కొనుగోలు వ్యయ సర్దుబాటు (FPPCA)కు సంబంధించిన పబ్లిక్ నోటీస్

వ్యవసాయం మరియు లైఫ్ లైన్ సేవలు మినహా పుదుచ్చేరిలోని U.T. లోని అన్ని వర్గాలకు చెందిన వినియోగదారులకు విద్యుత్ పంపిణీ మరియు రిటైల్ విక్రయంకు సంబంధించి డీమ్డ్ లైసెన్సీ కలిగిన విద్యుత్తు శాఖ, పుదుచ్చేరి వారు, గౌరవనీయమైన JERC వారిచే జారీ చేయబడిన టారిఫ్ ఆర్డర్ ది.31-03-2023లో ఉన్న నిబంధనల మరియు వారు ఆమోదించిన ఫార్ములా ప్రకారం ఈ ఆర్థిక సంవత్సరం 2023-24లో మొదటి త్రైమాసికంలో విద్యుత్ వినియోగం కోసం అదనపు విద్యుత్ ఇంధన శక్తి కొనుగోలు వ్యయాన్ని వసూలు చేయాలని ప్రతిపాదించినట్లు నోటీసు ఇవ్వడం జరిగింది.

ఆర్థిక సంవత్సరం 2023-24, మొదటి త్రైమాసికంలో విధించబడే కేటగిరీల వారీగా FPPCA ఛార్జీలు సారాంశం క్రింది పట్టికలో ఇవ్వబడింది. ఏప్రిల్-2023 నుండి జూన్-2023 వరకు వినియోగించిన యూనిట్ల కోసం దిగువ వివరించిన కేటగిరీల వారీగా అదనపు FPPCA ఛార్జీలు అక్టోబర్-2023 నుండి డిసెంబర్-2023 వరకూ వసూలు చేయబడతాయి.

ఆర్థిక సంవత్సరం 2023-24 మొదటి త్రైమాసికానికి ఏప్రిల్-2023 నుండి జూన్-2023 కేటగిరీల వారీగా వసూలు చేయబడే FPPCA ఛార్జీలు వివరాలు

క్రమ సంఖ్య	కేటగిరీ	ఆర్థిక సంవత్సరం 2023-24 కోసం ఆమోదించబడిన ఇంధన ఛార్జీలు	2023-24 కోసం ఆమోదించబడిన K ఫ్యాక్టర్	FPPCA ఫార్ములా ప్రకారం యూనిట్‌కు మొత్తం పెరుగుదల	మొత్తం ABR లో 10% కి పరిమితం చేయబడిన FPPCA
1	గృహ వినియోగం				
	0-100 యూనిట్ నెలకి	225	0.38	65	25
	101-200 యూనిట్ నెలకి	325	0.55	65	36
	201-300 యూనిట్ నెలకి	540	0.91	65	40
	నెలకు 300 యూనిట్ల కంటే ఎక్కువ	680	1.15	65	40
2	వ్యాపార వినియోగం				
	0-100 యూనిట్ నెలకి	600	1.01	65	66
	101-200 యూనిట్ నెలకి	705	1.19	65	77
	నెలకు 250 యూనిట్ల కంటే ఎక్కువ	780	1.32	65	79
3	పబ్లిక్ లైటింగ్	710	1.20	65	78
4	అల్పసామ్యత (ఎల్ టి) పారిశ్రామిక & నీళ్ళ టాంకులు				
	అల్పసామ్యత (ఎల్ టి) పారిశ్రామిక వినియోగం	635	1.07	65	70
	అల్పసామ్యత (ఎల్ టి) నీళ్ళ టాంకులు	720	1.22	65	72
5	కుటీర పరిశ్రమలు				
	0-100 యూనిట్ నెలకి	225	0.38	65	25
	101-200 యూనిట్ నెలకి	325	0.55	65	36
	201-300 యూనిట్ నెలకి	540	0.91	65	40
	నెలకు 300 యూనిట్ల కంటే ఎక్కువ	680	1.15	65	40
6	హెచ్ టి 1 పరిశ్రమలు				
	పరిశ్రమలు /ఐటి/ఐటిలు	545	0.92	65	60
	వాణిజ్యం	560	0.95	65	62
7	హెచ్ టి 2 ప్రభుత్వం & నీళ్ళ ట్యాంకులు	625	1.06	65	69
8	హెచ్ టి 3 - ఈ హెచ్ టి (EHT)	550	0.93	65	60
9	ఎలక్ట్రానిక్ వాహన ఛార్జింగ్ స్టేషన్లు	533	0.90	65	59
10	హోర్డింగులు	800	1.35	65	59

FPPCA యొక్క వివరణాత్మక విశ్లేషణ విద్యుత్ శాఖ వెబ్ సైట్ www.electricity.py.gov.in లో అందుబాటులో ఉంది.

సం/- **సూపరింటెండింగ్ ఇంజనీర్ మరియు హెచ్.ఓ.డి.**
విద్యుత్ శాఖ, పుదుచ్చేరి

No. 342/DIP/AD(Press)/2023-24

In The Court Of The Deputy Registrar Of Chits / Arbitrator :: Kakinada
Present: Smt. P.RamaLakshmi Patnaik
A.A.C.F.No. 61/2021

Between:
M/s. Margadarsi Chit Fund Private Limited (Formerly Known as Margadarsi Chit Fund Ltd) Amalapuram Branch, Represented by its Foreman /Branch Manager. ***...Disputant***
AND
K.S.D.Rama Krishna And Others
...Opponents

Opponent No-1:
Kommula Siva Durga Rama Krishna, S/o. K.Ganga Raju, Hindu, 28 Years, Prop: M/s. R.K.Enterprises, Near Red Bridge, Amalapuram, E.G.District. R/o. D.No. 6-1-12/1, Rama Krishna Nagar, Amalapuram, E.G.District.

పై నెంబరు డిస్ప్యూట్‌లో డిస్పూటెంట్ కంపెనీ వారికి రావలసిన బాకీ **రూ.5,07,939/-లు** కొరకు దావా దాఖలు చేసియున్నారు. మొదటి అపోనెంట్ అయిన మీయొక్క హాజరు నిమిత్తం ది.27-10-2023వ తేదీకి వాయిదా అయి ఉన్నది. కావున పై నెంబరు డిస్ప్యూట్‌లో ఆక్షేపణలు ఉన్నఎడల ఆరోజు అనగా **ది.27-10-2023 వ తేదీన ఉదయం గం॥ 10:30 ని॥లకు డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్ జిల్లా రిజిస్ట్రార్ ఆఫీసు, కాకినాడ వారి ఎదుట హాజరై ఆక్షేపణలు తెలియపరచుకోవలెను.** లేని ఎడల మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

By Order Of Deputy Registrar Of Chits, Kakinada

In The Court Of The Deputy Registrar Of Chits / Arbitrator :: Kakinada
Present: Smt. P.RamaLakshmi Patnaik
A.A.C.F.No. 172/2020

Between:
M/s. Margadarsi Chit Fund Private Limited (Formerly Known as Margadarsi Chit Fund Ltd) Amalapuram Branch, Represented by its Foreman /Branch Manager. ***...Disputant***
AND
Y.Vijaya Lakshmi And Others
...Opponents

Opponent No-6:
Bathula Sainath, S/o. B.Satyanarayana, Hindu, 28 Years, Coconut Business, Vuyuri Vari Meraka, Sakhinetipalli Mandal, E.G.Dt., R/o. D.No. 4-366, Vuyyuru Vari Meraka, Sakhinetipalli Mandal, E.G.District.

పై నెంబరు డిస్ప్యూట్‌లో డిస్పూటెంట్ కంపెనీ వారికి రావలసిన బాకీ **రూ.10,32,248/-లు** కొరకు దావా దాఖలు చేసియున్నారు. ఆరవ అపోనెంట్ అయిన మీయొక్క హాజరు నిమిత్తం ది.27-10-2023వ తేదీకి వాయిదా అయి ఉన్నది. కావున పై నెంబరు డిస్ప్యూట్‌లో ఆక్షేపణలు ఉన్నఎడల ఆరోజు అనగా **ది.27-10-2023 వ తేదీన ఉదయం గం॥ 10:30 ని॥లకు డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్ జిల్లా రిజిస్ట్రార్ ఆఫీసు, కాకినాడ వారి ఎదుట హాజరై ఆక్షేపణలు తెలియపరచుకోవలెను.** లేని ఎడల మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

By Order Of Deputy Registrar Of Chits, Kakinada

In The Court Of The Deputy Registrar Of Chits / Arbitrator :: Kakinada
Present: Smt. P.RamaLakshmi Patnaik
A.A.C.F.No. 111/2021

Between:
M/s. Margadarsi Chit Fund Private Limited (Formerly Known as Margadarsi Chit Fund Ltd) Amalapuram Branch, Represented by its Foreman /Branch Manager. ***...Disputant***
AND
K.Manga Raja Kumari And Others
...Opponents

Opponent No-2:
Adabala Venkata Suresh Kumar, S/o. A.Mohana Rao, Hindu, 35 Years, M/s. Alekhya Homes Building Systems P.Ltd., K..H.B.Colony, Hyderabad, R/o. D.No. 1-179/1, Gandhipuram, Merakapalem, Razole Mandal, E.G.District.

పై నెంబరు డిస్ప్యూట్‌లో డిస్పూటెంట్ కంపెనీ వారికి రావలసిన బాకీ **రూ.18,01,249/-లు** కొరకు దావా దాఖలు చేసియున్నారు. రెండవ అపోనెంట్ అయిన మీయొక్క హాజరు నిమిత్తం ది.27-10-2023వ తేదీకి వాయిదా అయి ఉన్నది. కావున పై నెంబరు డిస్ప్యూట్‌లో ఆక్షేపణలు ఉన్నఎడల ఆరోజు అనగా **ది.27-10-2023 వ తేదీన ఉదయం గం॥ 10:30 ని॥లకు డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్ జిల్లా రిజిస్ట్రార్ ఆఫీసు, కాకినాడ వారి ఎదుట హాజరై ఆక్షేపణలు తెలియపరచుకోవలెను.** లేని ఎడల మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

By Order Of Deputy Registrar Of Chits, Kakinada

మహారాజశ్రీ పెద్దాపురం 7వ అదనపు జిల్లా మరియు సెషన్స్ జడ్జి వారి కోర్టులో
G.O.P.No. 68/2023

బిట్వీన్:
కాలే కరుణ
(In the matter of minor Kale Renuka Lakshmi Resident of Amalapuram, Dr.B.R.Ambedkar Konaseema Dist)
...Petitioner
AND
నిల్ ***...Respondent***

పై నెంబరులో తెలిపిన పిటీషనరు కుమార్తె అయిన 1) కాలే రేణుకాలక్ష్మీ మైనరు అయినందున పిటీషనరుకి ఈ క్రింది తెలిపిన షెడ్యూలు దాఖలా ఆస్థిని ఆమె కుమార్తె చదువులు, తదితర ఖర్చులు నిమిత్తం అమ్ముటకు పర్మిషను ఇప్పించవలసినదిగా పై పిటీషనరు ఈ ఒరిజినల్ పిటీషనను పై కోర్టులో దాఖలు చేయడమైనది. సదరు విషయముపైన ఎవరికైనా ఎటువంటి అభ్యంతరములు ఉన్న ఎడల **ది.12-10-2023 సం॥రం తేదీన ఉదయం గం॥ 10:30 ని॥లకు పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి వారి యొక్క ఆక్షేపణలు తెలియపరచుకొనవలెను.** లేని ఎడల పరోక్షమున తీర్మానించబడునని ఈ ప్రకటన ద్వారా శ్రీ కోర్టు వారి ఆర్డరుతో తెలియజేయడమైనది.

Schedule: East Godavari District, Present Kakinada District, Peddapuram Mandal, Peddapuram, No.5, on the way of Kattamuru Puntha, D.No. 7-15-20, Side of House R.S.No. 193 of 4 Total Extent 1.61 Agricultural Land I Convered to House Land, Plot No. 29, 96.66 or 80.82 Sq. Yards Empty Site Boundaries:
East: Plot No. 30 --- 29 Feets. ***South:*** Colony Road --- 30 Feets. ***West:*** Road --- 29 Feets. ***North:*** Plot No. 30 --- 30 Feets. The above boundaries 96.66 Sq. Yards, all Easementary rights usual rights etc.

S.DURGARAO
Advocate, Peddapuram.
Cell: 99490 91423

మహారాజశ్రీ పెద్దాపురం 7వ అదనపు జిల్లా మరియు సెషన్స్ జడ్జి వారి కోర్టులో
G.O.P.No. 55/2023

బిట్వీన్:
గొడ్డు లక్ష్మి
(In the matter of minor children 1) Goddu Simhachalam (17 Yrs) 2) Goddu Pandu @ Veerababu (13 Yrs Resident of D.No. 7-1-102, Kattamuru Punta, Peddapuram, Peddapuram Mandal, Kakinada District)
...Petitioner
AND
నిల్ ***...Respondent***

పై నెంబరులో తెలిపిన పిటీషనరు కుమార్డు, కుమార్తెలు అయిన 1) గొడ్డు సింహాచలం, 2) గొడ్డు పండు @ వీరబాబు మైనరు అయినందున పిటీషనరుకి ఈ క్రింది తెలిపిన షెడ్యూలు దాఖలా ఆస్థిని ఆమె కుమార్డు, కుమార్తుల చదువులు, తదితర ఖర్చులు నిమిత్తం అమ్ముటకు పర్మిషను ఇప్పించవలసినదిగా పై పిటీషనరు ఈ ఒరిజినల్ పిటీషనను పై కోర్టులో దాఖలు చేయడమైనది. సదరు విషయముపైన ఎవరికైనా ఎటువంటి అభ్యంతరములు ఉన్న ఎడల **ది.17-10-2023 సం॥రం తేదీన ఉదయం గం॥ 10:30 ని॥లకు పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి వారి యొక్క ఆక్షేపణలు తెలియపరచుకొనవలెను.** లేని ఎడల పరోక్షమున తీర్మానించబడునని ఈ ప్రకటన ద్వారా శ్రీ కోర్టు వారి ఆర్డరుతో తెలియజేయడమైనది.

Schedule: East Godavari District, Present Kakinada District, Peddapuram Mandal, Peddapuram Sub Municipality, Peddapuram Sub Registry, Peddapuram Town Ward No. 8 Old New 7 Towards Southern side of Rajahmundry road Tatiyakula House on estern side and daba D.No. 21-1-26, Assessment No. 1062002702 latrine site portion bounded and Measured as follows:
Item No.1 Tatiyakula House Site Bounded By:
East: Ft. 37 Wall Belongs to Dammu Apparao. ***South:*** Ft. 17 Item No.2 some extent, house belongs to Duvvu Maridayya Remaining Extent. ***West:*** Ft. 42 Property of Goddu Maridyya (A Schedule) ***North:*** Ft. 16 Raja Veedhi. Within the above bounded 72.42 Sq. Yards or 60.55 Sq. Mts site and tatiyakula house.
Item No.2 Tatiyakula Paka Daba Latrine Site Bounded By:
East: Ft.24-06 Inches wall belongs to Dammu Apparao. ***South:*** Ft. 13-96 inches Kaluvu. ***West:*** Ft. 24-06 inches house belongs to Duvvu Maridyya. ***North:*** Ft. 13-06 inches Item No.1. Within the above bounded 36.75 Sq. Yards or 30.72 Sq. Mts site and tatiyakula Paka.

S.DURGARAO
Advocate, Peddapuram.
Cell: 99490 91423

In The Court Of The 4th Additional Junior Civil Judge :: Kakinada
O.S.No. 50/2023

Between:
Bondada Lakshmi ***...Plaintiff***
AND
Inti Raghavendra Rao Ane Ravindra and Others ***...Defendants***

TO:
D-1: Inti Raghavendra Rao @ Ravindra, S/o. (Late) Jagannadham, Age 50 Years, R/o. D.No. 62-5-10, Nunnaguppala Vari Street, Jagannadhapuram, Kakinada Urban Mandal, Kakinada Dist.
D-2: Chennakesavula Ramyambica Sushruta, W/o. Kartik, D/o. Inti Raghavendra Rao @ Ravindra, Age 30 Years, R/o. D.No. 62-5-10, Nunnaguppala Vari Street, Jagannadhapuram, Kakinada Urban Mandal, Kakinada Dist.

పై నెంబరు దావాలో 1వ మరియు 2వ ప్రతివాదులు అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు దావా సమన్లు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం **ది.30-10-2023వ తేదీకి వాయిదా వేసినారు. ఆరోజు ఉదయం గం॥ 10:30 ని॥లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని హాజరయ్యి మీయొక్క ఆక్షేపణలు తెలుపుకొనవలెను.** లేని ఎడల పై దావా మీ పరోక్షమున తీర్మానించబడును.

అంగాడ సత్య రాఘవేంద్ర
అడ్వకేట్, డో.నెం.44-14-18/1ఎ,
పెట్రోల్ బంక్ ప్రక్కన, పరదేశమ్మపేట,
జగన్నాధపురం, కాకినాడ.
సెల్: 88868 88844

In The Court Of The 4th Additional Junior Civil Judge :: Kakinada
I.A.No. 69/2023
O.S.No. 50/2023

Between:
Bondada Lakshmi
...Petitioner /Plaintiff
AND
Inti Raghavendra Rao Ane Ravindra and Others
...Respondents /Defendants

TO:
R-1: Inti Raghavendra Rao @ Ravindra, S/o. (Late) Jagannadham, Age 50 Years, R/o. D.No. 62-5-10, Nunnaguppala Vari Street, Jagannadhapuram, Kakinada Urban Mandal, Kakinada Dist.
R-2: Chennakesavula Ramyambica Sushruta, W/o. Kartik, D/o. Inti Raghavendra Rao @ Ravindra, Age 30 Years, R/o. D.No. 62-5-10, Nunnaguppala Vari Street, Jagannadhapuram, Kakinada Urban Mandal, Kakinada Dist.

పై నెంబరు పిటీషనులో 1వ మరియు 2వ రెస్పాండెంట్లు అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపినను తీసుకొనక కాలయాపన చేయు చున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం **ది.30-10-2023వ తేదీకి వాయిదా వేసినారు. ఆరోజు ఉదయం గం॥ 10:30 ని॥లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని హాజరయ్యి మీయొక్క ఆక్షేపణలు తెలుపుకొనవలెను.** లేని ఎడల పై పిటీషను మీ పరోక్షమున తీర్మానించబడును.

అంగాడ సత్య రాఘవేంద్ర
అడ్వకేట్, డో.నెం.44-14-18/1ఎ,
పెట్రోల్ బంక్ ప్రక్కన, పరదేశమ్మపేట,
జగన్నాధపురం, కాకినాడ.
సెల్: 88868 88844

మహారాజశ్రీ పెద్దాపురం 7వ అదనపు జిల్లా మరియు సెషన్స్ జడ్జి వారి కోర్టులో
G.O.P.No. 56/2023

బిట్వీన్:
గొడ్డు మంగ
(In the matter of minor children 1) Goddu Veera Satya Bhavani (Age 16) 2) Goddu Venkata Laxmi (Age 15) 3) Goddu Bangaram (Age 13) 4) Goddu Alekya (Age 11) Resident of D.No. 21-1-26, Satya Theatre Venuka, Peddapuram, Peddapuram Mandal, Kakinada District)
...Petitioner
AND
నిల్ ***...Respondent***

పై నెంబరులో తెలిపిన పిటీషనరు కుమార్తెలు అయిన 1) గొడ్డు వీరసత్యభవాని 2) గొడ్డు వెంకటలక్ష్మి 3) గొడ్డు బంగారం 4) గొడ్డు అలేఖ్య మైనర్లు అయినందున పిటీషనరుకి ఈ క్రింది తెలిపిన షెడ్యూలు దాఖలా ఆస్థిని ఆమె కుమార్డు, కుమార్తుల చదువులు, తదితర ఖర్చులు నిమిత్తం అమ్ముటకు పర్మిషను ఇప్పించవలసినదిగా పై పిటీషనరు ఈ ఒరిజినల్ పిటీషనను పై కోర్టులో దాఖలు చేయడమైనది. సదరు విషయముపైన ఎవరికైనా ఎటువంటి అభ్యంతరములు ఉన్న ఎడల **ది.13-10-2023 సం॥రం తేదీన ఉదయం గం॥ 10:30 ని॥లకు పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి వారి యొక్క ఆక్షేపణలు తెలియ పరచుకొనవలెను.** లేని ఎడల పరోక్షమున తీర్మానించబడునని ఈ ప్రకటన ద్వారా శ్రీ కోర్టు వారి ఆర్డరుతో తెలియజేయడమైనది.

Schedule: East Godavari District, Present Kakinada District, Peddapuram Mandal, Peddapuram Sub Municipality, Peddapuram Sub Registry, Peddapuram Town Ward No. 8 Old New 7 Towards Southern side of Rajahmundry road Tatiyakula House on estern side and daba D.No. 21-1-26, Assessment No. 1062002702 latrine site portion bounded and Measured as follows:
Item No.1 Tatiyakula House Site Bounded By:
East: Ft. 37 Wall Belongs to Dammu Apparao. ***South:*** Ft. 17 Item No.2 some extent, house belongs to Duvvu Maridayya Remaining Extent. ***West:*** Ft. 42 Property of Goddu Maridyya (A Schedule) ***North:*** Ft. 16 Raja Veedhi. Within the above bounded 72.42 Sq. Yards or 60.55 Sq. Mts site and tatiyakula house.
Item No.2 Tatiyakula Paka Daba Latrine Site Bounded By:
East: Ft.24-06 Inches wall belongs to Dammu Apparao. ***South:*** Ft. 13-96 inches Kaluvu. ***West:*** Ft. 24-06 inches house belongs to Duvvu Maridyya. ***North:*** Ft. 13-06 inches Item No.1. Within the above bounded 36.75 Sq. Yards or 30.72 Sq. Mts site and tatiyakula Paka.

S.DURGARAO
Advocate, Peddapuram.
Cell: 99490 91423